## 2026 నుంచి డిజిటల్ చెల్లింపుల్లో కొత్త నిబంధనలు

డిజిటల్ చెల్లింపులకు సంబం ధించి భారతీయ రిజర్వ్ బ్యాం క్(ఆర్బీఐ) కొత్త నియమాలు తీసుకురానుంది. డిజిటల్ లా వాదేవీల్లో ఎస్సెమ్మెస్ ఆధారిత ఓటీపీతో పాటు అదనంగా అథెంటికేషన్ ప్రక్రియ ఉం టుంది .ఇవి వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆర్బీఐ గురువారం ప్రకటించింది. ఈ నిబంధనల్లో భాగంగా ఎస్సెమ్మెస్ ఆధారిత వన్-టైమ్ పాస్వర్డ్కు మించి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ)ని అమలు చేసేందుకు అవసరమైన మార్గాలను అనుమతించనున్నారు. ప్రస్తుతం ఓటీపీ వ్యవస్థ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ.. పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ప్రత్యామ్నాయ అథెంటికేషన్ వ్యవస్థ ఉండాలని ఆర్బీఐ భావించింది. ఇదే సమయంలో అదనపు అథెంటికేషన్ ప్రక్రియను యాక్టివేట్ చేయడానికి

www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 27 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :31 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ
- బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు
- 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు





## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

## అరెస్టు చేసుకుంటారా? ఏం చేసుకుంటారో చేస్కోండి



- చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి
- తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు
- హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్ధాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్
- కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది
- రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహలను తట్టుకుని నిలబడ్డది

హైదరాబాద్

కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎల్ అండ్ టీ సంస్థపై మీడియాతో మాట్లాడిన సందర్భంగా కేటీఆర్ అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుకాల ఓ స్కీమ్ ఉంటది.. దాని వెనుకాల ఓ స్కాం ఉంటుంది. ఇది పక్కా.. ఆయన పేరుకే ముఖ్యమంత్రి కానీ ఆయన దందా బ్లాక్ మెయిల్. ఇవాళ చెప్పింది చిన్న విషయం.. ఇంకో - మిగతా3లో



## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి



## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భలే గుడ్ న్యూస్..
- ఇది కదా కావాల్సింది
- పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ
- ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింద 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతులు
- ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం
- ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు



హైదరాబాద్

ఇంటి నిర్మాణ ఖర్చులు పెరగడంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తోంది. కూలీల కొరత, పెరిగిన ఖర్చులు, లబ్ధిదారుల ఇబ్బందులు ఉన్న క్రమంలో.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకంతో అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణానికి 90 రోజులు ఉపాధి పనులుగా గుర్తింపు లభిస్తుంది. రోజుకు రూ.307 చొప్పున కూలీలకు చెల్లింపు జరగనుంది. దీంతో మొత్తం 90 రోజులకు కూలీలకు - మిగతా3లో



## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

- వర్షాలపై సీఎం సమీక్ష
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి
- నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి
- హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలపై సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు - మిగతా3లో




## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టు

# కోట గరువులో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

గ్రామాభివృద్ధి దిశగా ముందడుగు ప్రజల్లో సంతోషం



**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హుకుంపేట మండలంలోని గన్నేరు పుట్టు పంచాయితీ, కోట గరువు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం పంచాయితీ సర్పంచ్ సోకేలి కృష్ణా రావు, మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల్ రావు లు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.4 లక్షల వ్యయంతో ఈ సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను ఈ రహదారులు తొలగిస్తాయని, రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని హామీ ఇచ్చారు. నిధులు మంజూరు కావడం, పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీకుమద్దుల సర్పంచ్ సూకురు బొంజన్న దొర, వార్డు మెంబర్ గెమ్మెలి దానాపు రాజు, మాజీ వార్డు మెంబర్ కాకరి సత్తిబాబు, పీసా ప్రెసిడెంట్ పాంగి హరికృష్ణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి మాధవి, ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు కొర్ర అప్పారావు, మజ్జి అప్పారావు, పాంగి జోగన్న, గ్రామ యువత గెమ్మెలి రాజారావు, కాకరి మత్స్యరాజు, కొండబాబు, మహిళలు దూరు పార్వతమ్మ, కాకరి పుష్పవతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలి

**ఏజెన్సీలో నా ట్రైబల్ అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చి వేయాలి**

**పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్ లో ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి.**

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) ఆధ్వర్యంలో పాడేరు కలెక్టర్ ప్రజా గ్రీవెన్స్ నందు 1/70 చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలని, నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందించడం జరిగినది. దీన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ 1/70 చట్టం, ల్యాండ్ ఎంక్రోచ్ మెంట్ చట్టం 1905, గౌరవ సుప్రీంకోర్టు జీవో 188 ( పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ) మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిల్ 47/2025 ఉత్తర్వులు ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఏప్రిల్ నెలలోని అక్రమ కట్టడాలు గుర్తించి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారని. కానీ ఆ ఉత్తర్వులు ఐటీడీఏ, రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు సక్రమంగా అమలు చేయటం లేదని అయన ఆవేదన వ్యక్తపరిచారు. పాడేరు, రంపచోడవరం ,చింతూరు ఐటిడిఏ పరిధిలోగల అన్ని ప్రాంతాలలో పంచాయితీ రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలకు నోటీసులు జారీ చేసి ఉన్నారని, కానీ అక్రమ దారులతోటి కుమ్మక్కై వాటిని తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాల, న్యాయస్థానాల, ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించక పోవడం వెనక కారణమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజా గ్రీవెన్స్ లో దరఖాస్తులపై దరఖాస్తులు ఇస్తున్న గాని సమస్యలు పరిష్కారం మాత్రం జరగటంలేదని ఆయన అన్నారు. ఫిర్యాదులు పరిష్కరించలేని ప్రజా గ్రీవెన్లు ఎందుకని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏజెన్సీ చట్టాలు మరియు న్యాయస్థానాల ఆదేశాల ప్రకారం ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు కూల్చివేయాలని గత ఆరు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పై అధికారులు కింద స్థాయి అధికారులకు మా ఫిర్యాదులు సిఫర్స్ చేయడమే సరిపోతుంది గాని కింది స్థాయి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు ఇప్పటివరకు లేవని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీలోని రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులు ముడుపులకు అలవాటు పడి ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, భూ అక్రమ నిషేధిత చట్టాలను అమలు చేయట్లేదని, న్యాయస్థానాలు ఉత్తర్వులు సైతం ధిక్కరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇటువంటి అధికారుల వలన ఏజెన్సీ చట్టాలు పూర్తిగా సర్వనాశనం అవుతున్నాయని అంతేకాక మైదాన ప్రాంతాల నుండి నాన్ ట్రైబల్స్ విపరీతంగా వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాంతాలన్నిటిని వ్యాపార సముదాయా లుగా మార్చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మొదట్లో కనీసం రోడ్డు విస్తీర్ణ పేరుతో నైనా హడావుడి చేసిన అధికారులు ఇప్పుడు ఏ చర్యలు తీసుకోకపోవడం



వెనక కారణాలను శ్వేత పత్రం ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏజెన్సీ చట్టాలను అమలు చేయకుండా అక్రమ కట్టడాలను కూల్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పీతా ప్రసాద్ మోడీ నూకరాజు తదితరులు ఉన్నారు.

# గోమంగి మినీ గురుకులం హెచ్ఎం, వార్డెన్ సస్పెన్షన్ డిమాండ్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులం హెచ్ఎం, వార్డెన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులంలో జరుగుతున్న ఘటనలపై గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు.)నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ పివోను కలిసి ఈ విషయమై ఫిర్యాదు చేశారు.గత వారం 18వ తేదీన సాయంత్రం 4:30 గంటలకు ఆట స్థలంలో ఆడుకుంటున్న ఏడవ తరగతి విద్యార్థినులను హెచ్ఎం, వార్డెన్ కర్రతో దారుణంగా కొట్టడమే కాకుండా, "బయటకు చెబితే టీసీ ఇచ్చి పంపిస్తాం" అని బెదిరించారన్న ఆరోపణలు వెలువడాయి. విద్యార్థులు మెనూలో సరైన ఆహారం ఇవ్వడంలేదని గతంలో అధికారుల ముందే చెప్పడంతో ప్రతీకార చర్యగా కొట్టారని బాధితులు తెలిపారు.గత ఆరు నెలల్లోనే రెండుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగినా, అధికారులు సరైన దర్యాప్తు చేయకుండా కేవలం మామూలు పద్ధతిలో నిర్ధారణ చేసి వదిలేశారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. "మెనూ ప్రకారం భోజనం పెట్టరు. పురుగు పడిన ఆహారాన్నీ తీసేయమని చెప్పినా, తినేయండి అంటూ బలవంతం చేస్తున్నారు"




అని విద్యార్థులు వాపోయారు.పరిసర గ్రామాల కార్మికులు (వర్కర్, క్లీనర్) కూడా చదువుకునే పిల్లలను వేధిస్తున్నారని తల్లిదండ్రులు తెలిపారు. ప్రభుత్వ విద్యా సదుపాయాలను వక్రీకరించి తమ ఆధిపత్యం చూపిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం స్పష్టంగా హెచ్చరిస్తూ "హెచ్ఎం, వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి. వర్కర్, క్లీనర్‌ను మారుస్తూ విద్యార్థులకు న్యాయమైన వాతావరణం కల్పించాలి. లేదంటే దసరా సెలవుల తరువాత స్కూల్‌కు మా పిల్లలను పంపం" అన్నారు.జీఏస్యూనేతలు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును అగౌరవపరుస్తూ అన్యాయం జరుగుతోందని, తక్షణ చర్యలు తీసుకోకుంటే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## - టవర్ కట్టారు... కానీ సిగ్నల్ మాయం!

రెండేళ్లుగా నిరుపయోగం: కొంతిలి గ్రామంలో బి ఎస్ ఎన్ ఎల్.టవర్

గ్రామస్తుల గోడు: టవర్ ఉంది నెట్‌వరకు లేదూ?

డిజిటల్ కలలపై నీళ్లు చల్లిన బి ఎస్ ఎన్ ఎల్.నిర్లక్ష్యం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కొంతిలి గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం స్థాపించిన బి ఎస్ ఎన్ ఎల్.సెల్ టవర్ ఇప్పటికీ నిరుపయోగంగా మారి ఖాళీగా నిలిచిపోయింది. గ్రామం మధ్యలో ఆకర్షణీయంగా పెంచిన ఆ టవర్ లిప్రజలకు మెరుగైన కమ్యూనికేషన్ సౌకర్యం కల్పిస్తుందన్న ఆశలు రేకెత్తించినా, ఇప్పటి వరకూ ఒక్క సిగ్నల్ కూడా ప్రసారం చేయకపోవడం గ్రామస్థులను నిరాశపరుస్తోంది."టవర్ కట్టినప్పుడు మాకు సంతోషం కలిగింది. కానీ ఇవాళ అసలు ప్రయోజనం లేకుండా నిలిచి పోయింది. టవర్ ఉంటే ఏమి లాభం? సిగ్నల్ వెలువడకపోతే మాకు కష్టాలే" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్‌ఫోన్ నెట్‌వర్క్ అందక, గ్రామ ప్రజలు రోజువారీ పనుల్లో, విద్యార్థులు ఆన్‌లైన్ చదువులో, రైతులు వ్యవసాయ సమాచారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో సైతం ఫోన్ ద్వారా బయట వారిని సంప్రదించడం కష్టసాధ్యమవుతుందని వారు చెబుతున్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటి వరకు ఎటువంటి



చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సదుపాయాలు పెంపొందించాలంటూ ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు ఇలాంటివి నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామ ప్రజలు లి" లిటవర్ కట్టారు , కానీ సిగ్నల్ వెయ్యడం మర్చిపోయారు"లిలి అని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.

## ఘనంగా మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏ ఏం సి చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూభారతదేశానికి ఆర్థిక స్వేచ్ఛ తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి,డైరెక్టర్లు చెట్ల కిషన్, దేశెట్టి లక్ష్మీరాజం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, మండల నాయకులు కడారి తిరుపతి, సందీ మల్లారెడ్డి, తోట మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్, అమీరి శెట్టి లక్ష్మీనారాయణ, ఐలేని వంశీధర్ రావు, ఇస్లావత్ రవి, నాయక్ ముదిగంటి పవన్ రెడ్డి, కుంచె రాజేందర్, శ్యామ్ సుందర్ రెడ్డి, మూల రాంరెడ్డి, బొడ్డు రమేష్, మహిపాల్ గౌడ్,మంద సత్తయ్య, బుర్ర సంపత్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు

## కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు తహసీల్దార్ కు వినతి



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** కేంద్రంలో గిరిజన బంజారా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా కమ్యూనిటీ భవన్ నిర్మనం కొరకూ ప్రభుత్వ స్థలం 15 నుంచి 20 గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ అదేవిధంగా ఏడుమోటాలపల్లి తండా లో గిరిజన బంజారా భవన్ నిర్మాణం కొరకూ ప్రభుత్వ స్థలం కోసం ప్రతిపాధిక వినతి ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఏడుమోటాలపల్లి లో ఐకేపి సెంటర్ కోసం పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమటి లో వెళ్లాలంటే దాంట్లో స్థలం లేక అంత దూరం వెళ్లలేక రైతులు మా గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మా ఏడుమోటాలపల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ స్థలం సేకరించి ఐకేపీ సెంటర్ కోసం మంజూరు కావాలని కోరగా పెగడపల్లి మండల తహసీల్దార్. ఆనంద్ గారు డి ఆర్ డి ఓ ద్వారా ప్రతిపధిక చేసి ఐకేపి సెంటర్ వచ్చే లాగా కృషి చేస్తాం అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బంజారా సంఘం ధర్మపురి నియోజకవర్గం. అధ్యక్షులు నగావత్ జీవన్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నగావత్ శ్రీను నాయక్, గిరిజన సంఘం పెగడపల్లి మండల అధ్యక్షులు.నగావత్ తిరుపతి నాయక్, ఇస్లావత్ అంజి నాయక్ తదితరులు గిరిజన బంజారా నాయకులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు ఉప్పరి యాదగిరి మేకల డెవిడ్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు

## సూర్యవంశ ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో సూర్యవంశ అరెకటిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నాడు ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రోజున జరిగిన దంపతుల పూజా కార్యక్రమంలో కళ్యాణ్కార్ పద్మనర్సింగరావు, జమాల్పూర్ దుర్గాబాయి నందలాల్ శ్రీవిద్య ప్రసాద్ దంపతుల నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, మహిళా భక్తులచే అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా అమ్మవారిని నెలకొల్పడం జరిగిందని ఐదో రోజు అమ్మవారు మహా లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారని అమ్మవారికి వడిబియ్యం సమర్పించామని తెలిపారు.అమ్మ దయ ఉంటే అంతా మంచే జరుగుతుందని ఆ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యవంశ అరెకటిక సంఘం అధ్యక్షులు కళ్యాణ్కార్ కిషన్, కళ్యాణ్కార్ లింగోజీ,జమాల్ పూర్ విఠల్, నంద లాల్, అమర్, లక్ష్మణ్, భక్తులు, సూర్యవంశ ఆరె కటిక సంఘం నాయకులు పాల్గొన్నారు

# పీజీఆర్ఎస్ కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలి

**అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

**పీజీఆర్ఎస్ కు 121 వినతులు**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ( పీజీఆర్ఎస్ ) వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించగా, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 121 వినతులు అందాయని తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఏపి.గవర్నమెంట్ . ఇన్. (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నిర్దేశిత గడువులోగా పూర్తి కాని ధరఖాస్తులపై ఆరాతీసి ప్రతీ శుక్రవారం పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తూల పరిశీలనా కార్యక్రమం సోమవారం చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని పెద్దబయలు మండలం ఇంజిర పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి రమణమ్మ తమ పంచాయతీ పరిధిలో సుజ్జరీ, తులం, కుమారీ గుంట, కొంద్రు తదితర 8 గ్రామాలకు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు జి. మాడుగుల మండలం వంజరి పంచాయితీకి చెందిన గెమ్మెల చిన్ని తనకు సంబంధించిన జన్మన్ ఇల్లు ప్రపోజ్డ్ స్థలంలో ఉన్నందున బిల్లు పెట్టడం అవదని సాంకేతిక కారణాలు ఉంటే సరిచేసి ఇళ్ళు కట్టుకోవడానికి అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు అందజేశారు పెద్దబయలు మండలం తాడేవిది గ్రామస్థులు ఎ. మత్స్య రాజు తనకు సంబంధించిన భూమిలో సుమారు 1200 నీలగిరి వృక్షాలు ఉన్నాయని చెట్లు అమ్ముకొనుటకు రెవెన్యూ, అటవీ శాఖల అనుమతులు కోరుతూ దరఖాస్తు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి.మురళీ, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, ఆర్అండ్బి ఇఇ బాలసుందర బాబు, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు పి.బి.కె పరిమళ, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం.హేమలత పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**తెలంగాణ వీర వనిత , వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి మరియు ముట్రాజ్ పల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, ఈరోజు ఐలమ్మ జయంతి సందర్భంగా వారి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి బహుజన ధీరత్వానికి చిట్యాల ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాటా స్ఫూర్తి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమన్నారు, ప్రజా వ్యతిరేక పాలనపై దిక్కరాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళల ఎందరో నాయకులకు ఉద్యమకారులకు ఆదర్శమని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చాకలి చిట్యాల ఐలమ్మ ప్రత్యేక వేడుకలను అధికారికంగా చేపట్టేదన్నారు, మన తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అన్నారు, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి చిట్యాల ఐలమ్మ అని అన్నారు, పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయమన్నారు, చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను గతంలోని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా అమలు చేసిందని తెలిపారు, భావితరాలకు ఆ మహనీయురాలు చరిత్ర పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని తెలిపారు, గతంలోని కేసీఆర్ ప్రభుత్వం రజక సోదరులకు పెద్దపీట వేసిందన్నారు, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసిందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వీర వనిత ఐలమ్మ విగ్రహాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టించడం జరిగిందన్నారు, నియోజకవర్గంలో కూడా దాదాపు మండల హెడ్ క్వార్టర్లలో కొన్ని గ్రామాలలో చాకలి చిట్యాల ఐలమ్మ విగ్రహాలను పెట్టడం జరిగిందన్నారు, గతంలోని కేసీఆర్ ప్రభుత్వం సబండ వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు, వారిని రాజకీయంగా కూడా స్థానం కల్పించిందన్నారు, ఎమ్మెల్సీ లాంటి పదవులతో పాటు రాష్ట్ర కమిషన్లో బోర్డు సభ్యులకు నియమించి రజకులకు అందించాల్సిన అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత కేసీఆర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ రాజమౌళి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, మల్లేశం, కిషన్ రెడ్డి, బొగ్గుల చందు, హైదర్ పటేల్, వసీం ఖాన్, మన్నె వెంకట్, ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు రజక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు రాచకొండా ఎల్లేష్ రామ్ గారి శ్రీధర్ మెతుకు నరసింహులు మెతుకు సాయిబాబా, తదితరులున్నారు

# కొండపోచమ్మ సాగర్ సందర్శనను పూర్తిగా నిషేధించడం జరిగింది



**మీ పిల్లలు జాగ్రత్త, పిల్లల పై ఓ కన్నేసి ఉంచండి, పిల్లల బాధ్యత తల్లిదండ్రులదే**

**కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, ప్రాజెక్టుపై వెళ్లకుండా స్టాపర్స్ మరియు ఫ్లెక్సీలు, మరియు పోలీస్ బందోబస్తు తో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ ఏసిపి నరసింహులు ఈ సందర్భంగా సందర్భంగా ఏసిపి గారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్, ఎక్కే ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రాజెక్టు లోపటికి దిగడానికి ఎవరికి కూడా అనుమతి లేదని తెలిపారు, ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు .కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టులోకి దిగడం పూర్తిగా నిషేధించడం జరిగింది ఎవరైనా ప్రాజెక్టులోకి దిగి చేపలు పట్టడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘ భవనం నిర్మాణానికి మిగులు నిధులు విడుదల



**సామాన్యుడి అస్త్రంపెగడపల్లి :** తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో పెగడపల్లి మండల పద్మశాలి సంఘ భవనం మిగులు పనుల కోసం 5.లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీని మండల పద్మశాలి సంఘఓ నాయకులకు అందజేశారు. మంత్రికి సంఘ నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఇందుకు సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్ గారికి, సంఘము నాయకులు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు పెగడపల్లి మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు గాజుల గంగామల్లేశం, కార్యదర్శి భోగ గంగాధర్, క్యాషియర్ భోగ గోపి, యూత్ అధ్యక్షులు సాంబారు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## “ సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం” ప్రచార బ్యానర్ విడుదల




**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత , జీఎస్టీ అధికారులతో కలిసి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అను ప్రచార బ్యానర్ను విడుదల చేశారు

## స్థానిక సంస్థల జెడ్పిటిసి, ఎంపీపీ సర్పంచ్ ఎన్నికలకు సన్నతం కావాలి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** తరిగొప్పుల మండలం రాబోయే స్థానిక సంస్థలు ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ పిలుపునిచ్చారు, జెడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అలాగే బిఆర్ఎస్ పార్టీ యొక్క,సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు,కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు,బిఆర్ఎస్ పార్టీ యొక్క ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేయాలని అన్నారు,,ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లు పరుశరాములు, సంపత్, శ్రీను,శ్రీకాంత్,రమేష్, కానుకరాజు,జంపుల్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన కపిలేశ్వరపురం మండల వైయస్సార్సీపి కన్వీనర్ గూటం సత్యనారాయణ



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి తన నివాసంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో కపిలేశ్వరపురం మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గూటం సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి సత్యనారాయణ ని పరిచయం చేస్తూ పార్టీ ఆవిర్భావం నుంచి తాతపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడుగా మరియు సర్పంచ్ గా మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా అహర్నిశలు పార్టీ కోసం పాటుపడే వ్యక్తిగా మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి పార్టీని నడిపిస్తున్నారని ఎమ్మెల్సీ తోట జగన్ కి వివరించారు. మాజీ సీఎం జగన్ స్పందిస్తూ సత్యనారాయణ లాంటి గొప్ప నాయకుడు కీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్సీ తోట ద్వారా నాకు తెలియజేయాలని భవిష్యత్తులో పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని సత్యనారాయణ కు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు దక్కేల చూసే బాధ్యత తనాదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయ పదంలో నడిపించాలని సత్యనారాయణ కు సూచించారు. మండలంలో మొట్టమొదటిసారిగా అధ్యక్షుడుగా ఒక దళితుడికి అవకాశం ఇచ్చిన ఘనత ఎమ్మెల్సీ తోటకి దక్కుతుందని మీ సూచనలు తప్పక పాటిస్తూ పార్టీ కోసం పనిచేస్తాని సత్యనారాయణ హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు

# మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకోవాలి

**ప్రాథమిక దశలోనే గుర్తించాలి**

**జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** క్యాన్సర్ పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత తెలిపారు.ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన ప్రత్యేక వైద్య శిబిరం పరిశీలనకు శుక్రవారం ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే నిర్మూలన చాలా సులభమన్నారు. అలా కాకుండా నిర్లక్ష్యం చేస్తూ మూడు,నాలుగు దశల్లో వైద్యులు వద్దకు వస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు విస్తరిస్తుందని దాన్ని అరికట్టడం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. మార్కెట్లో విచ్చలవిడిది దొరికే ఆహార పదార్థాలు తీసుకోకుండా ప్రకృతినుండి వచ్చే ఆహారాన్ని అధికంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏడాదికి సుమారు 70 వేల క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అధికారికంగా వస్తున్నారన్నారు. అలాగే సుమారు 45 వేల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారన్నారు. అయితే ఈ వ్యాధికి 34 శాతం కారణం నోటి, బ్రెస్ట్,గర్భాశయ ముఖ ద్వారం గా నిర్ధేశించడమైనదన్నారు. ఈ మూడు రోగాలను ఎవరికి వారు స్వీయ పరీక్ష ద్వారా గుర్తించడం చాలా సులభమన్నారు. దీనికి సంబంధించి అవగాహన కల్పించేందుకు వైద్యాధికారులతో పాటు గ్రామాల్లో ఉండే ఏఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌వో లు, ఆశా వర్కర్ల వరకు అవగాహన కల్పించామన్నారు.వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఎవరికి వారు ఈ వ్యాధి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. పూర్తి స్థాయిలో వ్యాధి నిర్ధారణకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పిఓయు 222 గ్రీన్ చానల్ ఓపి ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది మంగళ, గురువారాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో గుర్తించిన ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు ఆ వ్యక్తికి, ఆశ వర్కర్లకు రూ.200 చొప్పున ఇవ్వబడుతుందని ఆమె వివరించారు. ఇంత చక్కటి ఆకాశాన్ని వినియోగించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం ఉందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈనెల 17 నుంచి వచ్చే నెల రెండు వరకు 549 ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సుమలత వివరించారు.ఈ కార్యక్రమంలో చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ ఎన్.లక్ష్మి స్నేహలత తదితరులు ఉన్నారు.

# మజ్జి వలస గ్రామాల్లో జరుగబోయే అరణ్య గర్జన సభను విజయవంతంగా చేయాలని సీపీఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.



**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** జగ్గంపేట మండలం లో ఈ నెల (సెప్టెంబర్ 27.)న నిర్వహించనున్న ఈ సభకులి గిరిజనులు, ఉపాధి కార్మికులు, విద్యార్థులు, సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.సీపీఎం జిల్లా కార్యదర్శి పీ. అప్పల నరస మాట్లాడుతూ "అరణ్య గర్జన యాత్ర గిరిజన, ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణ కోసం, అటవీ భూములపై అధికారం కోసం, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం జరుగుతోంది. ఈ పోరాటం మన హక్కుల కోసం, న్యాయం కోసం ఒక ఘోష. మజ్జి వలసలోని అరణ్య గర్జన సభను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలి," అని పిలుపునిచ్చారు .సెప్టెంబర్ 22న సీలేరు గ్రామాల్లో ఉపాధి కార్మికులతో ప్రారంభమైన అరణ్య గర్జన యాత్ర నేడు మజ్జి వలసకు చేరుకుంది. యాత్రలో వివిధ ప్రాంతాల్లో కార్మికులతో, గిరిజన సంఘాలతో సభలు నిర్వహించారు. జంబు వలసలో ఉపాధి కార్మికులతో సాగిన సభలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రభుత్వ విధానాలు గిరిజన, ఆదివాసీ అవసరాలను నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఈ సభ ఐక్యతను ప్రదర్శించే వేదికగా నిలబడుతుందని నాయకులు స్పష్టం చేశారు. గిరిజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ఉద్యమకారులు అందరూ ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అరణ్య గర్జన యాత్ర బృందంలో నాయకులు కొర్ర త్రినాధ్, ఈశ్వరావు, మాజీ సర్పంచ్ కొండలరావు, వరహాలు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోక పోతే తిరుగుబాటు తప్పదు ఎంఎల్ సి బల్మూర్



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** హుజూరాబాద్ నియోజక వర్గం లో పర్యటించిన ఎం ఎల్ సి బల్మూర్ వెంకట్ జమ్మికుంట పట్టణం లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన బల్మూర్ వెంకట్ అనంతరం ఎం ఎల్ సి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి మున్సిపాలిటీకి అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యం తో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని అన్నారు.దీనిలో భాగంగానే హుజూరాబాద్ , జమ్మికుంట మున్సిపాలిటీలకు 15 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.నిధులు కేటాయించిన ముఖమంత్రికి కృతజ్ఞతలు చెప్పాల్సింది పోయి నేను కొట్లాడితే నిధులు వచ్చాయని స్థానిక ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వేరే పార్టీల ఎమ్మెల్యేలు ఉన్న నిధులు కేటాయించడం ప్రజా ప్రభుత్వ ఉద్దేశ్యం అని ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించి ప్రజల కష్టాలను తీర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తోంది అని ఆయన పేర్కొన్నారు స్థానిక ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకపోతే ప్రజల తిరుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పోనగంటి మల్లయ్య,ఎగ్గని శ్రీనివాస్,సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## జగన్‌పై బాలకృష్ణ అసభ్య పదజాలం అంగీకారమేమీ కాదు"

**అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా :** హిందూపూర్ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు అరకు ఎమ్మెల్యేఘాటైన ప్రతిస్పం దన"సభలో మాట్లాడిన తీరు ప్రజాస్వామ్యానికి మచ్చ" వైసీపీ నాయకుల విమర్శలుబాలకృష్ణ వాడిన భాషను వెనక్కు తీసుకోవాలని డిమాండ్వార్తా కథనంఅనంతగిరి, సెప్టెంబర్ 26: హిందూపూర్ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీవుతున్నాయి. ఈ వ్యాఖ్యలను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఘాటుగా ఖండించారు.ఈరోజు అనంతగిరి మండల కేంద్రంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మత్స్యలింగం "బాధ్యతగల పదవిలో ఉండి, సభా వేదికను సాక్షిగా చేసుకుని మాజీ ముఖ్యమంత్రిని 'సైకో' అని సంబోధించడం అసహనానికి గురిచేసిందని" పేర్కొన్నారు.మత్స్యలింగం మాట్లాడుతూ, "మాజీ ముఖ్యమంత్రిని గౌరవించకుండా, సమాజంలో ఆమోదయోగ్యం కాని భాష వాడటం తగదని, ఇలాంటి పదజాలం అసెంబ్లీ ప్రతిష్టను దిగజారుస్తుందని" అన్నారు. బాలకృష్ణ వాడిన పదజాలాన్ని వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే "ప్రజాస్వామ్య చట్టసభలో ఇలాంటి మాటలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని, త్వరలోనే ప్రజలు మీకూ, మీ ప్రభుత్వానికీ తగిన బుద్ధి చెబుతారు. మీ సంస్కారం ప్రజలకు బహిర్గతమైపోయింది" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే శోభ హైమావతి, ఎంపీపీ శెట్టి నేలవేణి, మండల పార్టీ అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రముఖ నాయకులు మరియు పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయం లో...తోట పృధ్వీ రాజ్ పూజలు...



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మండపేట ఏడిద రోడ్డు లోని ప్రసిద్ధి చెందిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం లో వైసిపి నాయకులు తోట పృధ్వీ రాజ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా లు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అమ్మవారికి మహిమ వుందన్నారు. భక్తులకు చక్కని సౌకర్యాలు కల్పిస్తున్న చైర్మన్ వాలిన వీరబాబు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, వైసిపి నాయకులు తణుకు అశోక్, కోనాల చంద్రబోస్, నమ శివ, చంద్రశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ పోస్టర్

**ఆవిష్కరణపార్టీ నేతలందరికీ పిలుపునిచ్చిన రేగం మత్స్యలింగం**



**సామాన్యుడి అస్త్రం సీతారామరాజు :** అరకు ఎమ్మెల్యే రేగం, మత్యలింగం పార్టీ ఐక్యతకు నాంది పలకనున్న ప్రత్యేక కార్యక్రమానికి పిలుపునిచ్చారు.అరకు నియోజకవర్గ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో ప్రధాన ఘట్టం రానుంది. రేపు శనివారం (సెప్టెంబర్ 27) ఉదయం 10 గంటలకు పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి అరకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం.మత్స్యలింగం పార్టీ అనుబంధ విభాగాల నాయకులందరినీ ఆహ్వానిస్తూ పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, యాక్టివిటీ సభ్యులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, విభాగాల అధ్యక్షులు, మండలాధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితర కీలక నాయకులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడమే ఈ డిజిటల్ బుక్ పోస్టర్ ప్రధాన లక్ష్యమని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రేపటి కార్యక్రమం పార్టీ బలోపేతానికి, నేతల ఐక్యతకు వేదిక కానుందని భావిస్తున్నారు.

## ఆదిపరాశక్తి...మహాలక్ష్మి అవతారంలో శ్రీ విద్యాధరి

**భక్తులకు దివ్యదర్శన కల్పించిన అమ్మవారు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి అమ్మవారు ఆదిపరాశక్తి శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. శ్రీ విద్యా సరస్వతి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణ, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూపచార పూజ, రాజోప పచార పూజలు, చండీ హెూమం తదితర ప్రత్యేక పూజలతో పాటు సకల ఆభరణాలు, కరెన్సీ నోట్ల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ మహిషాసుర సంహారంతో అమ్మవారు పూజలందుకోగా, శక్తి స్వరూపిణి శ్రీ మహాలక్ష్మి చల్లని చూపులు మనందరిపై ఉంటాయని అన్నారు. అలాగే నవరాత్ర పర్వదినాలలో దర్శిస్తే ఆ కుటుంబం సకల సంపదలతో తులతూగుతుందని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా వర్గల్ క్షేత్రంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**రజక సంఘం ఆధ్వర్యంలో ఘనమైన వేడుక**

**చాకలి ఐలమ్మకి నివాళులర్పించిన చైర్మన్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మండల రజక సంఘం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని చాకలి ఐలమ్మ నివాళులు అర్పించి, భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిపిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ అన్యాయాలపై పోరాడుతూ ముందుకు సాగాలని మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి కోరినారు. అనంతరం కమలాపూర్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించినారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, కొడపాక రవీందర్ ,వైనాల సాంబయ్య ,మాజీ సర్పంచి అంకతి సాంబయ్య, కొలిపాక శంకర్ ,పోలోజు రజిత తదితరులు పాల్గొన్నారు.

# లలిత మహా త్రిపుర సుందరి దేవి ఆలయాన్ని అభివృద్ధి చేసే భాద్యత నాది బల్మూర్ వెంకట్.

టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్

ఆలయన్నీ అభివృద్ధి చేయాలని ఆలయ కార్యనిర్వాహకులు మరియు గ్రామా ప్రజలు ఎమ్మెల్సి వెంకట్ ను కోరగా సానుకూలంగా స్పందించి అమ్మ జగన్మాత సమక్షంలో హామీ ఇచ్చిన బల్మూర్ వెంకట్.

వచ్చే శరన్నవరాత్రి ఉత్సవాల వరకు ఆలయన్నీ అభివృద్ధి లో భాగంగా పూర్తిగా నిర్మాణం ఎమ్మెల్సీ నిధులనుంచి కేటాయిస్తా.

ఆ లలిత అమ్మవారి అనుగ్రహంతో హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి .

ఎందరో నాయకులూ ఎలక్షన్ లలో గుడికి వచ్చి హామీలు ఇచ్చారు కానీ అమ్మ దేవాలయ అభివృద్ధి కి నోచుకోకపోవడం ఎక్కడి స్థానిక శాసన సభ్యుని పనితీరు ఎందో కనిపిస్తుంది .ఎలక్షన్ల ముందు లలిత దేవాలయ అభివృద్ధి కి ఎమ్మెల్యే గా గెలిచినా వెంటనే పది లక్షల రూపాయలతో ఆలయన్నీ అన్ని రకాలుగా అభివృధి చేస్తా అన్న మాటలు ఎక్కడ పోయినయ్ .ని రాజకీయ లబ్ది కోసం కుటుంబాన్ని , దేవుళ్లను రోడ్డుమీదకు తీసుకొచ్చి గెలిసినవ్ అనడు నువ్వు ఇచ్చిన హామీలు ఎక్కడ పోయినయ్ కౌశిక్ రెడ్డి .


ప్రజా ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులను హుజురాబాద్ , జమ్మికుంట పట్టణాలకు విడుదల చేస్తే నువ్వు డప్పు కొట్టుకుంటున్నావ్ .

నువ్ తెస్తా అన్న 1000 కోట్లు ఎక్కడ పోయినయ్ కౌశిక్ రెడ్డి .

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి బల్మూర్ వెంకట్ పర్యటనలో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలోని న్యూ కాలనీ శ్రీ లలిత మహా త్రిపుర సుందరి దేవి పీఠం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఆలయ కార్యనిర్వాహకులు మరియు గ్రామా ప్రజలు . బల్మూర్ వెంకట్ ను ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ్ రామ్ శర్మ , కార్తీక్ శర్మ మరియు ఆలయ కార్య నిర్వాహకులు వాణి మరియు కాలనీ వాసులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్ ను ఆలయన్నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనీ , ఆలయం అభివృద్ధి కి నోచుకోలేక సాక్షత్తు ఆ జగన్మాతనే మీ దగ్గరనుంచి సహాయ సహకారాలను అర్థిస్తోంది అని ఆలయన్నీ ఏ ఒక్క నాయకుడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు . ఎలక్షన్ల టైం లో నేనంటే నేను అభివృద్ధి చేస్తానని చెప్పిన నాయకులూ కనీసం ఆలయం ముందునుచి వెళు న్నక్రమాలో అమ్మవారిని దర్శించుకోలేని ధావిర్భాగ్యం ఏర్పడింది అని ఆలయ అభివృద్ధి యొక్క సమస్యలను వివరించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్ హామీ . హుజురాబాద్ పర్యటనలో భాగంగా న సోదరులు చిన్నల శ్రీకాంత్ యాదవ్ , ఉమ్మడి సందీప్ జర్నలిస్ట్ అఖిల్ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయాన్ని సందర్శించి అమ్మవారి అశీసులు పొందాలని కోరగా నేను అమ్మవారిని



దర్శించుకోవడం జరిగింది . ఆలయ కార్యనిర్వాహకులు గ్రామప్రజలు కోరిక మేరకు పూర్తి స్థాయిలో 100% ఆలయాన్ని అభివృధి చేసే పూర్తి భాద్యత నాది అమ్మవారి మాట ఇస్తున్న అని తెల్పగా గానే ప్రజలందరూ సంతోషించారు . ఎలక్షన్ల ముందు నాయకులూ తిరిగే క్రమంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మాటలు ఇచ్చారు అని గ్రామా ప్రజలు తెల్పగా స్థానిక ఎమ్మెల్యే 10 లక్షల రూపాయలతో ఆలయాన్ని అభివృధి చేస్తానని మాట ఇచ్చారని ఇంత వరకు ఆలయాన్ని సందర్శించిధీ లేదని గ్రామా ప్రజలు ఆవేదన వ్యక్తం చేసేసరికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్ తన యొక్క ఎమ్మెల్సీ కోట నిధులనుంచి కేటాయించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని హమిస్తు . వచ్చే శరన్నవరాత్రి ఉత్సవాలవరకు ఆలయాన్ని పూర్తి స్థాయిలో అన్ని హంగులతో నిర్మించుకొని నాయొక్క పర్యవేక్షణలో లోనే నవరాత్రి ఉత్సవాలను కూడా జరిపిస్తానని మాట ఇస్తున్న. ఎమ్మెల్సీ హామీకి గ్రామప్రజలు హర్షం టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్ నేడు



ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి కుర్షి చేస్తానని తమ ఎమ్మెల్సీ కోట నుంచి నిధులు కేటాయిస్తానని అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి కె హామీ ఇవ్వడం చాల సంతోషమని , ఎందరో నాయకులూ ఓట్లప్పుడు నేను చేస్తా అంటే నేను చేస్తా నాని చెప్పినవారే కానీ ఎంతవరకు ఆలయన్నీ నిర్మించి 20 సంవత్సరాలుగా అమ్మను ప్రతిష్టాపన చేసి 11 సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క నాయకుడు ఎమ్మెల్సీ వెంకట్ లాగా నిధులు కేటాఇంచి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చింది లేదని కానీ పిలవగానే వచ్చి గ్రామా ప్రజలకు ఒక్క మాటతో సమస్యలను అర్థం చేసుకొని హామీ ఇవ్వడం పట్ల చాల సంతోషంగా వుంది అని ఎలాంటి నాయకుడే భవిషత్ తరాలకు కావాలను కోరుతూ గ్రామప్రజలు అందరూ అంధపడటం జరిగింది . ఈ కార్యక్రమలో భవాని దీక్షాపరులు , గ్రామా ప్రజలు , మహిళలు , కాంగ్రెస్ పార్టీ నాయకులూ మరియు తదితరులు పాల్గొన్నారు .

# చాకలి ఐలమ్మ నేటి తరం మహిళలకు ఆదర్శం

. . . అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సామాన్యుడి అస్త్రం, నిజామాబాద్ :** చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, ఆడవారు అంటే అభలలు కాదు ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ఓబీసీ మోర్చా నాయకులతో కలిసి వినాయక్ నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషన్నిపాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్



మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఇద్దరే మహిళలు ఖురేషి,వ్యోమిక ఉగ్రస్తావరాలను ద్వాంసం చేసి భారతీయ మహిళా నారీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి నిరూపించారని అన్నారు. నేటి మహిళలు సాకాలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి భాయ్ లాంటి వీర వనితల పోరాట స్పూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగోళ్ళ లక్ష్మినారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు స్వామి యాదవ్, గిరి బాబు, నాగరాజు, బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** చిన్న రావుల పెల్లి గ్రామానికి చెందిన మద్దూరి రజిత, రమేష్ తల్లిగారు మైసమ్మ 17వ వర్ధంతి సందర్భంగా ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి అనాథ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరి రమేష్ మాట్లాడుతూ: మా అమ్మగారి వర్ధంతి సందర్భంగా వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చింది. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నరేంద్ర, పవన్, కర్రె రాజశేఖర్, జోగు ఉదయ్, రోహిత్, రాజ్, నామాల పవన్‌కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ జిల్లా మానవ సేవే మాధవ సేవ



## పద్మశాలి సంఘ భవనానికి 5 లక్షల ప్రొసీడింగ్ అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో పెగడపల్లి మండల పద్మశాలి సంఘ భవనం మిగులు పనుల కోసం 5.లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీని మండల పద్మశాలి సంఘఓ నాయకులకు అందజేశారు. మంత్రికి సంఘ నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఇందుకు సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్ గారికి,సంఘము నాయకులు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు పెగడపల్లి మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు గాజుల గంగామల్లేశం, కార్యదర్శి భోగ గంగాధర్, క్యాషియర్ భోగ గోపి, యూత్ అధ్యక్షులు సాంబారు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన బోనాల ఊరేగింపు లో పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన బోనాల ఊరేగింపు లో పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య . దుర్గా మాత ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అమ్మ వారి ని దర్శించుకొని కార్మికుల కు ముందస్తు గా దసర పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అమ్మ వారి దీవెనలు సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, ఎం.చక్రపాణి, బాలక్రిష్ణ, రియాజొద్దీన్, రంజిత్, కీర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరికీ ముందస్తు గా దసరా పండుగ శుభాకాంక్షలు.

ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :**శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో అమ్మ వారిని దర్శనం చేసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఈ సందర్భంగా అమ్మ వారి దీవెనలు సింగరేణి పై కార్మిక వర్గం వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆయన కోరుకోవడం జరిగింది. అదే విధంగా ముందస్తుగా కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి, రాజిరెడ్డి , భక్తి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలకి రుణాలు మంజూరు చేయాలి



సామాన్యుడి అస్త్రం పాడేరు

గిరిజన ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలకి రుణాలు మంజూరు చేయాలి రాష్ట్ర జీసీసీ చైర్మన్ వినతిడ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి : కిడారి శ్రావణ్ కుమార్గిరిజన ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు అవసరం జీసీసీ చైర్మన్ డిమాండ్మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేసిన జీసీసీ చైర్మన్ఉపాధి, ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి గిరిజన హక్కుల కోసం జీసీసీ చైర్మన్ పిలుపువార్తా ..గిరిజన ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేశారు.విజయవాడ అమరావతి సచివాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేసి సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మాలిలా ద్వారా పండించే కూరగాయలకు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పరచి, పంటల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగేలా చూడాలని" కోరారు.అలాగే పీఎంఈజీపీ (పీఎంఈజీపి.) పథకం ద్వారా మహిళలకు రుణాలు మంజూరు చేసి కుట్టుమిషన్‌లు, విస్తరకులు వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న డిమాండ్‌ను మంత్రి ముందుంచారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ ఈ అంశంపై శానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ మీడియాలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

# చింతల వీధి సచివాలయంలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ప్రత్యేక వైద్య శిబిరం



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతలవీధి గ్రామ సచివాలయంలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" (ఎస్ ఎన్ ఎస్ పి ఏ) ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం మినుములూరు పి.హెచ్.సి వైద్యాధికారి డా. వి సాయిశ్రీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు హాజరై మాట్లాడుతూ తేది 17.09.2025 నుండి 02.09.2025 వరకు నిర్వహిస్తున్నఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వార 18 సం.లు పై బడిన మహిళలకు వైద్య సేవలు కలిపించుట, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించడం జరుగునని, అత్యవసర వైద్యం అవసరమైనవారికి రెఫరల్ సేవల ద్వార ఉన్నతాసుపత్రులలో చేర్పించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతున్నారు. అలాగే పోషకాహార సలహాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని,మహిళలు, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్య పరిస్థితి ముందుగానే తెలుసుకొని అవసరమైన చికిత్సలు పొందాలని పేర్కొన్నారు. ముఖ్య అతిదిగా పాల్గున్న గ్రామ సర్పంచ్ వి సీతమ్మ మాట్లాడుతూ ఈ వైద్య శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారి డా. వి సాయిశ్రీ మాట్లాడుతూ పి.హెచ్.సి మినుములూరు పరిధిలో నిర్వహిస్తున్న "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యాక్రమం ద్వార 18 సంవత్సరాల పైబడిన మహిళలకు సాధారణ క్యాన్సర్లు, జీవన శైలి వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించడం, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయుటం, అవసరమైన వారికి చికిత్స చేయడం జరిగిందని, మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనత గుర్తించుట కొరకు హెచ్.బి రక్త పరిక్షలు నిర్వహించి తగిన చికిత్సలు చేయడమైనదన్నారు. గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించుటం జరిగిందన్నారు.పోషకాహారం పై కౌన్సిలింగ్, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు, అవసరమైన వారికి చికిత్సలు, మాతా శిశు సంరక్షణ కార్డులు అందజేత, పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తింపు పరిక్షలు, పిల్లలు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం, యుక్తవయస్సు బాలికలకు బహిష్టు పరిశుభ్రతపై అవగాహన కలిపించడం జరిగిందన్నారు .ప్రత్యేక అవగాహన కార్యక్రమాల ద్వార రోగులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుచున్నదన్నారు. మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోనిర్వహించిన "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ప్రత్యేక వైద్య శిభిరంలో 131 మంది స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించడం జరిగిందని, వీరిలో 15 మంది గర్భిణిలకు, 2 మంది బాలింతలకు, 49 రక్తపోటు వ్యాది రోగులకు, 65 మంది సాధారణ వ్యాధులకు పరిక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. పోషకాహారం మాసోత్సవాల సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సిబ్బంది ద్వార పౌష్టికాహార స్టాల్ ను ఏర్పాటు చేసి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కలిపించడం జరిగిందన్నారు. పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను, రక్తహీనత నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి వివరించడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకరరావు, హెల్త్ సూపర్ వైజర్ పి వరలక్ష్మి, సచివాలయం పరిధి హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగరాజు, ఏ.ఎన్.ఏంలు ఎస్ సుశీల యం.వి.వి.ఎస్ కుమారి, సి.హెచ్.ఓ సంధ్య, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# జిఎస్టి రేట్ కట్ పై అందరికి అవగహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. ఎస్. దినేష్ కుమార్**




**సామాన్యుడి అస్త్రం పాడేరు** జిఎస్టి రేట్ కట్ పై అవగహన కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం గిరిజన జిల్లా సమాఖ్య కార్యాలయం నుండి ర్యాలీ జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముఖ్యంగా జిఎస్టి రేట్ కట్ చేయడం శుభపరిణామం అన్నారు. దాదాపుగా ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయం ప్రజల కోసం వదిలి ప్రజలకి సేవింగ్ పెరగడానికే ఈ కార్యక్రమం అన్నారు. పాడేరులో ఉన్న మహిళలతో ఉంటున్న కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ తో ఇక్కడ ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకి ఈ జిఎస్టి 20 వలన వచ్చిన రేట్ కట్ గురించిన విషయాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వలన ప్రజలకు ఉపయోగం ఏంటి ఈ రేట్ కట్ సెప్టెంబర్ 22 నుంచి అమలుకు వచ్చిన విషయాలు కూడా ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఏఏ ఐటమ్స్ దీనికి ముందు అధిక ధరల్లో అధిక పర్సంటేజ్ ఆఫ్ జిఎస్టి లో పెట్టిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి కొత్త స్లాబ్ కి వచ్చిన రేట్ కి అమ్మాలి అనే విషయాలు కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ అవగాహనా ర్యాలీలో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారి వి మురళీ, జిఎస్టి నోడల్ అధికారి పద్మజా వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# గానుగుపహాడ్ వంతెన నిర్మించలేని చేతకాని దద్దమ్మలు జనగామ ప్రజా ప్రతినిధులు..





**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా జెఎసి జనగామ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న హుస్నాబాద్ రహదారిపై గానుగపహాడ్ వాగుపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఈరోజు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని సందర్శించిన జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాను పహాడ్ బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి నాయకులు యాసర కరుణాకర్ మాట్లాడుతూ ఒక కోటి రూపాయల నిధులు లేక మూడు సంవత్సరాలుగా వంతెన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని దీని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదకు వస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని వాపోయాడు. మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజాప్రతినిధులు దద్దమ్మలు కాబట్టే ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేయలేని పరిస్థితిలో ఉన్నారని అటువంటి ప్రజాప్రతినిధులకు పని చేయడం చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని అసమర్ధ నాయకులను కోవాలని డిమాండ్ చేస్తారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయకులు తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో విడుదల చేసింది. జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. బీసీ కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేను అనుసరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించింది. నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు.

## కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో లష్మిబాయ్ కుంట లో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవంలో భాగంగా భక్తులు కుంకుమ పూజలో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు చేసి కుంకుమ పూజలో పాల్గొనడం జరిగింది. వారి వారి కోరికలను నెరవేచుకోవడానికి మహిళలు పిల్లలు కలిసి దుర్గాదేవిని భక్తి శ్రద్ధలతో కొనియాడారు

## ధర్మకంచ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ:** ధర్మకంచ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు ఘనంగా బతుకమ్మ వేడుకలు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జనగామ పట్టణం లోని ధర్మకంచ లో ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డా అనురాధ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఆశలు ఘనంగా పాటలు పాడి నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డా కమలసన్ మరియు డా శ్రీతేజ హెల్త్ సూపర్వైసర్ రమేష్ మరియు ఇతర హాస్పిటల్ సిబ్బంది మరియు ఆశలు పాల్గొన్నారు

## ధర్మకంచ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ధర్మకంచ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు ఘనంగా బతుకమ్మ వేడుకలు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జనగామ పట్టణం లోని ధర్మకంచ లో ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డా అనురాధ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఆశలు ఘనంగా పాటలు పాడి నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డా కమలసన్ మరియు డా శ్రీతేజ హెల్త్ సూపర్వైసర్ రమేష్ మరియు ఇతర హాస్పిటల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## నిండుకుండలా మారిన కమలాపూర్ చెరువు

**చెరువు మత్తడిని సందర్శించిన మార్కెట్ చైర్మన్**





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లాలో అతిపెద్ద చెరువులలో ఒకటైన కమలాపూర్ పెద్ద చెరువు నిండి మత్తడి పడుతుంది రెండువేల ఎకరాల ఆయకట్టుతో చుట్టూ పది గ్రామాలకు సాగునీరు త్రాగునీరును అందిస్తున్న ఈ చెరువు నిండుకుండలా కనబడడం రైతులకు మత్స్య పారిశ్రామికులకు చాలా ఆనందదాయక విషయమని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తెలిపినారు వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య కొండపాక మనీష్ పుల్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు

## బూజునూరు జమ్మికుంట రహదారి దురస్థితి



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండలం రహదారిపై గుంతల మయం, వర్షపు నీటితో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బూజునూరు గ్రామం నుండి జమ్మికుంటకు వెళ్లే రహదారి గుంతలతో నిండిపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి ఆ గుంతల్లో నీరు నిలిచిపోతుంది. దీంతో బస్సులు, లారీలు వంటి పెద్ద వాహనాలు వెళ్లినప్పుడు ఆ నీరు చిమ్మి రహదారి ఇరువైపులా ఇళ్ల పరిసరాల్లో మురికి నీరు చేరుతోంది. స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత 15 రోజుల క్రితం అర్ధరాత్రి ఒక యువకుడు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రహదారిపై ఉన్న గుంతలో పడిపోవడంతో గాయపడ్డాడు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రెండు రోజుల తర్వాత మృతిచెందాడు. ప్రజలు ఇలాంటి ప్రాణనష్టం జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని తీవ్రంగా మండిపడుతున్నారు. రహదారిపై గుంతలను తక్షణమే పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు

# అరెస్టు చేసుకుంటారా?
# ఏం చేసుకుంటారో చేస్కోండి

-మొదటిపేజీ తరువాయి

నాలుగైదు రోజుల్లో ఒక పెద్ద విషయం కూడా చెబుతాను. ఇంకో కార్పొరేట్ సంస్థను ఎట్ల బ్లాక్ మెయిల్ చేశాడో అది కూడా చెప్తాను. ఆధారాలతో సహా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు. వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి. మమ్మల్ని అరెస్టు చేసుకుంటారా.. ఏం చేసుకుంటారో చేస్కోండి.. నేను ఏ తప్పు చేయలేదు. ఎంత ధైర్యం ఉంటే.. నేను ఒక మంత్రిగా పదేండ్లు పని చేశాను.. లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమని చెప్పాను. సీఎంను అడిగాను.. ఆయన స్పందించలేదు. ఏసీబీ కేసు ఇద్దరి మీద ఉంది.. మీ కెమెరాల ముందే లైడిటెక్టర్ టెస్ట్ తీసుకుంటా రండి అని చెప్పాను. ఇప్పుడు కూడా అదే ఆఫర్ ఇస్తున్నా.. నేను తప్పు చేయలేదు కాబట్టి నిజాయితీకి ధైర్యం ఎక్కువ.. నేను తప్పు చేయలేదు కాబట్టి నాకు ఆధైర్యం ఉంది. అరెస్టు చేసుకుంటారా..? ఏం చేసుకుంటారో వదిలేయండి. నన్ను అరెస్టు చేస్తే పైశాచిక ఆనందం వస్తుండొచ్చు సీఎం రేవంత్ రెడ్డికి అది కూడా ఒకే. కానీ మేం కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టం.. 4 వేల పెన్షన్.. తులం బంగారం, స్కూటీ ఇవన్నీ ఇచ్చేదాకా కాంగ్రెస్ ను వెంటాడుతూనే ఉంటాం.. నీవెన్ని డైవర్షన్ గేమ్‌లు ఆడినా మేం వదిలిపెట్టం కాంగ్రెస్ పార్టీని అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**ఆ 280 ఎకరాల భూమిపై సీఎం రేవంత్ కన్నుపడింది.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్ధాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది. రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహాలను తట్టుకుని నిలబడ్డది. ఒక వైపు మీరు చెబుతున్నారు తెలంగాణ రైజింగ్ అని.. మరి రైజింగ్ ఉంటే ఎల్ అండ్ టీ ఎందుకు పారిపోయే పరిస్థితి వచ్చిందో చెప్పాలి. స్వయంగా ఎల్ అండ్ టీ సంస్థను సీఎం బెదిరిస్తున్నారు నిస్సిగ్గుగా.. ఎల్ అండ్ టీ సీఎఫ్‌వో శంకర్ రామన్‌ను జైల్లో వేస్తా అని చెప్పాడు సీఎం రేవంత్ రెడ్డి. ఫ్రీ బస్సు వల్ల మెట్రోకు నష్టం జరుగుతుంద అని అన్నాడు శంకర్ రామన్. అంతే దానికి జైల్లో వేస్తా అన్నాడు సీఎం. నువ్వేమన్న నియంతవా.. నువ్వేమైనా కిమ్‌వా.. ఇంత అరాచకమా..? నీ ఇష్టమున్నట్టు మాట్లాడుతావా.. అహంకారపూరితంగా మాట్లాడుతావా..? మీ తప్పులు ఎత్తి చూపిస్తే జైల్లే వేస్తావా సమస్యను పరిష్కారించాల్సింది పోయి వార్నింగ్ ఇస్తున్నాడు సీఎం. ఎల్ అండ్ టీ వాళ్లు మాకు చుట్టాలా..? మాకేమన్న వ్యాపార భాగస్వామ్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఎల్ అండ్ టీ మీద పగ ఈరోజుది కాదు.. మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు సెవనెన్త్ బ్లాక్‌లో కుంగాయి. నాడు ఎల్ అండ్ టీ సంస్థను పిలిస్తే ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజల మీద రూపాయి భారం పడకుండా మేం పునర్ నిర్మాణం చేస్తామని ముందుకు వచ్చారు. అది ఆయన కోపం. కాళేశ్వరం కూలేశ్వరం అయిపోయిందని చెప్పి మొత్తుకుంటే లాభం అయితదని అనుకుంటే.. భారం పడకుండా మేం కడుతామంటే మేం చేసిన చిల్లర పంచాయతీ బంద్ అయిపోతదని రేవంత్ రెడ్డి భావించారు. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు. ఎల్ అండ్ టీ మీద వరుసగా మేడిగడ్డ నుంచి మెట్రో దాకా వెంటాడుతూ వేధిస్తూ ఉన్నాడు. దాని మీద కక్ష గట్టి వెళ్లిపోయేలా చేసింది రేవంత్ రెడ్డినే. బాంబులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎల్ అండ్ టీ అడ్డం వచ్చిందా..? ఇక్కడి కాంట్రాక్టుల్లో. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ఎల్ అండ్ టీకి క్వాలిఫికేషన్ లేదట.. బాంబులేటి కంపెనీకి ఉందంట.. కక్ష గట్టి ఎల్ అండ్ టీని టెక్నికల్‌గా డిస్ క్వాలిఫై చేసి అవమాన పరిచి నేన్నుంత కాలం పని చేయకూడదని కక్ష కట్టి పంపించారు. వంత పాడకపోయినందుకు, రూ. 250 కోట్లు పెట్టి మేడిగడ్డ రిపేర్ చేస్తామని చెప్పినందుకు చివరకు ఈ రకంగా ఎల్ అండ్ టీని వెళ్లగొట్టిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ సంస్థ వెళ్లిపోవడంతో ఇవాళ 15 వేల కోట్ల రూపాయాలు రాష్ట్ర ప్రజల నెత్తిమీద పడింది. సీఎం బ్లాక్ మెయిల్ రాజకీయాల వల్ల ఇది జరిగింది. మెట్రో నిర్వహణ నిమిత్తం ఎల్ అండ్ టీ సంస్థకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 280 ఎకరాల స్థలం ఇచ్చింది. ఐటీడీఏ ఉద్యోగులకు జీతాల్లేవు కానీ.. ఈ రాష్ట్ర ప్రజల రూ. 15 వేల కోట్ల భారం మోపారు. పలు కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెడుతున్నాయి. ఈ 22 నెలల కాలంలో రూ. 2 లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారు రేవంత్ రెడ్డి అని కాగ్ చెప్పింది. ఎల్ అండ్ టీ వెళ్లిపోవడం వల్ల మరో 15 వేల కోట్ల అప్పు. ఈ అప్పును ఎవరు కడుతారు. ఆర్టీసీ కార్మికులకు. ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు, పదవీ విరమణ ఉద్యోగులకు బెనిఫిట్స్‌కు, ఆరు గ్యారెంటీలకు పైసల్లేవు. కానీ చిల్లర రాజకీయాలకు పైసలు ఖర్చు పెడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ వెళ్లగొట్టడం వెనుకా పెద్ద ఎజెండా ఉంది.. ఎల్ అండ్ టీకి అప్పగించిన 280 ఎకరాల మీద సీఎం కన్ను పడింది. అయితే అమ్ముకోవచ్చు.. లేదా ఇంకెవరికైనా వారికి దగ్గరగా ఉండే సంస్థలకు అమ్ముకోవచ్చు. ఇది సీఎం ఎత్తుగడ. అలాగే కొన్ని మాల్స్ ఉన్నాయి. వాటిని ఎవరెవరికి రాసుకుంటారో.. అడ్డగోలు దోపిడీకి ఎలా తెర తీస్తారో మీరందరూ చూస్తారు. చెప్పేటోళ్లకు లేదు కానీ రాసేటోళ్లకు అయినా ఉండాలి కదా..? పీపీపీ అంటే పబ్లిక్ ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ కదా.. మెట్రోను లీజుకు ఇచ్చింది.. ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు కూడా లీజుకు ఇచ్చిందే. ఇవాళ రేవంత్ రెడ్డి నిర్వాకం 15 వేల కోట్ల అప్పు ప్రజల మీద రుద్దుతుంటే దాన్ని అందంగా రాస్తారు అని కేటీఆర్ మండిపడ్డారు.

**సీఎం రేవంత్ అహంకారం వల్లే ఎల్ అండ్ టీ వెళ్లిపోయింది**

పెట్టుబడులకు స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ నుంచి ఆ సంస్థ వెళ్లిపోయిందంటే అది తెలంగాణ రాష్ట్రానికి మాయని మచ్చ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయాన్ని చాలా బాధ్యతరాహిత్యంగా, ఆలోచనరహితంగా తీసుకుంటే.. అదేదో గొప్ప పని అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ వార్తా పత్రికలు, ప్రసార మధ్యామాలు రాశాయి. తప్పుడు కథనాలు రాసిన పత్రికలకు, ప్రజలకు సమగ్రంగా చెప్పాలని ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. 2014లో మేం బాధ్యత తీసుకున్నప్పుడు మెట్రో పనులు కేవలం 25 శాతం మాత్రమే పనులు అయ్యాయి.. 2008లో వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పబ్లిక్ ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్‌లో మెట్రో కోసం టెండర్లు పిలిచారు. మెటాస్ సంస్థ వచ్చింది.. చాలా ఆశ్చర్యంగా పత్రికలు రాశాయి. ఈ సంస్థ ఉల్టా ప్రభుత్వానికి పైసలు ఇస్తదని రాశారు. మెట్రో లాభసాటి అని చెప్పడానికి ప్రయత్నించాయి. ఆ సంస్థ వెనక్కిపోయి ఎల్ అండ్ టీ టెండర్ తీసుకుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దదైన పబ్లిక్ ప్రయివేటు పార్ట్‌నర్ షిప్ భాగస్వామ్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ పిలిచి ఫైనల్ చేసి ఎల్ అండ్ టీకి అప్పగించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి పని మెట్రో పనులు 25 శాతం పూర్తయ్యాయి. కేసీఆర్ బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ప్రజా రవాణను మెరుగుపరచాలని, ఐటీ ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో మెట్రోను త్వరితగతిన పూర్తి చేశారు. రాబోయే రోజుల్లో ఐటీ ఉద్యోగులు మూడు రెట్లు పెరుగుతారని, ఉజ్వల నగరంగా పెరుగుతుందని చెప్పి నాడు కేసీఆర్ మొత్తానికి 2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేశాం. ప్రధానిని ఆహ్వానించి నవంబర్ 29న 2017న ప్రారంభించాం అని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత కొవిడ్ వచ్చింది. ప్రజా రవాణా స్తంభించిపోయే పరిస్థితి. మళ్లీ ఎల్ అండ్ టీ వారు కంగారు పడ్డారు. వడ్డీ లేని రుణం ఇస్తామని చెప్పి.. 2070 దాకా నడపాలని ధైర్యం చెప్పి ప్రభుత్వం నుంచి సాఫ్ట్ లోన్ కింద రూ. 900 కోట్లు కేబినెట్ అనుమతితో ఇచ్చాం. ఎల్ అండ్ టీ ముందుకు పోయింది. పీక్ అవర్స్‌లో సరిపోవట్లేదు కోచ్‌లో పెంచండి అని అడిగారు. అందుకు అనుగుణంగా కోచ్‌లు కూడా పెంచామని కేటీఆర్ తెలిపారు. 69 కిలోమీటర్లు మెట్రోను పూర్తి చేశాం పాతబస్తీ మినహా. హైటెక్ సిటీ ఆవాస హోటల్ వద్దకే మెట్రో ఉంటే.. ఐటీ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని దాన్ని రహేజా మైండ్ స్పేస్ వరకు పొడిగించాం. అర్ధవంతంగా, ఆలోచనతో మెట్రోను పూర్తి చేశాం. రెండో అతిపెద్ద మెట్రో నెట్ వర్క్ దేశంలో రెండో అతిపెద్ద వ్యవస్థ మేం దిగిపోయ నాడు. ఇంకో పని చేశాం. దిగపోయే ఆరు నెలల ముందు.. మెట్రో నగరాల్లో ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉందని ఆలోచన చేసి.. మైండ్ స్పేస్ నుంచి శంషాబాద్‌కు ఓఆర్ఆర్ వెంట టెండర్ పూర్తి చేశాం. శంకుస్థాపనం చేశాం. ఎల్ అండ్ టీ టెండర్ దక్కించుకుంది.. పనులు ప్రారంభించడమే మిగిలి ఉండే. ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు కారిడార్‌కు స్థలం సేకరించి పెట్టారు వైఎస్సార్. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని.. శంషాబాద్ వరకు ఎయిర్‌పోర్టు మెట్రో కోసం ప్రయత్నం చేశాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రజా రవాణా మెరుగుపరచాలనుకున్నాం. శంషాబాద్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఇక్కడికి వచ్చి పని చేసుకునేందుకు ఆలోచన చేశాం.. 37 కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు మెట్రోకు బీఆర్ఎస్ ప్రభుత్వం అంకురార్పణ చేసింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు కేసీఆర్ కేబినెట్ పచ్చజెండా ఊపింది. 160 కిలోమీటర్లు ఓఆర్ఆర్ చుట్టూ, ఇక మిగతాది భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ దాకా కేబినెట్ ఆమోదం ఇచ్చాం. దశల వారీగా చేస్తామని చెప్పాం. ప్రజా రవాణాకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. మెట్రోను కాపాడుకుంటూ, విస్తరణకు ఏర్పాట్లు చేసుకుంటూ.. సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోయాం. ఈ ప్రభుత్వం వచ్చి రాగానే మొదట్టమొదటి నిర్ణయం.. ఎయిర్ పోర్టు మెట్రోను అనాలోచితంగా రద్దు చేశారు. ఈ పాటికి అయిపోయేది.. రెండేండ్లు దాని టర్మ్. కేటీఆర్ భూములు ఉన్నాయట అని పిచ్చి ఆలోచనలతో ఎల్ అండ్ టీకి దెబ్బ కొట్టారు. వాళ్లను వెళ్లగొట్టారు. అక్కడ్నుంచి రేవంత్ రెడ్డికి ఎల్ అండ్ టీకి పంచాయతీ మొదలైంది అని కేటీఆర్ గుర్తు చేశారు.

# కేసీఆర్‌ను కడిగిపారేసిన కాగ్

**హైదరాబాద్ :** కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల




కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశా రు. తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి.మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** ఇల్లందకుంట మండలంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రతి మహిళను అన్యాయాలపై ధైర్యంగా నిలబడేలా ప్రేరేపించాలని తెలంగాణ రజక యూత్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆలేటి శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట రజక సంఘం మండల అధ్యక్షుడు రావుల ఎల్లయ్య, శ్రీనివాస్, మల్లేష్, ఎల్లయ్య, సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** సిరిసిడు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గా యువ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా, యాద ధనుంజయ్ సమన్వయంతో ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మహిళలు భక్తి భావంతో కుంకుమపూజలో పాల్గొని దుర్గాదేవిని స్మరించుకుంటూ భజనలు, పాటలు ఆలపించారు. కార్యక్రమంలో సాములు యాంసాని సునీల్, వెనిశెట్టి నాగరాజు, యాదరాజు, యాద కార్తీక్, కొండ వినయ్, కొక్కులు విష్ణు తదితరులు భక్తులతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండగా, భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ కార్యక్రమాన్ని గజ్వేల్ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. సందర్భంగా కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల పట్ల తల్లి దండ్రులు ఎలా నడుచుకోవాలి, విద్యార్థిని ల భవిష్యత్తు కు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్యాశాఖ తీసుకుంటున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మొదటి సంవత్సరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మెడల్ ప్రజెంట్ చేశారు. అనంతరం బీసీ హాస్టల్ వార్డెన్ గీతాంజలిని, జ్యోతిని కళాశాల ప్రిన్సిపల్ సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని విభాగాలను అప్రమత్తం చేయాలని సీఎస్‌కు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

-మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.27,630 వరకు ఆదాయం కలుగుతుంది. బేస్‌మెంట్ పనులకు 40 రోజులు, స్లాబ్ పనులకు 50 రోజులు ఉండేలా పనుల స్పష్టంగా నిర్ణయించారు. ఎంపీడీవోలు ముందుగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆ జాబితాను గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు పంపాలి. ఉపాధి పనులు పూర్తయ్యాకనే ఇతర పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ పురోగతిని పూర్తిగా పర్యవేక్షించేందుకు మూడు దశల్లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. ప్రారంభ దశలో, మధ్య దశలో, పూర్తి అయిన తర్వాత ఫొటోలతో పాటు లబ్ధిదారుల ఫొటో కూడా ఉండాలి. పనులు పూర్తయిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ధృవీకరిస్తే మాత్రమే చెల్లింపులు జరుగుతాయి.

చెల్లింపుల వివరాలు, లబ్ధిదారుల జాబితాను పంచాయతీ నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి. అంతేకాకుండా.. ప్రత్యేక రిజిస్టర్ రెడీ చేసి సామాజిక తనిఖీల సమయంలో అందుబాటులో ఉంచాలి. ఈ నిర్ణయం వల్ల కూలీలకు పనులు లభిస్తాయి. జాబ్‌కార్డు కలిగిన లబ్ధిదారులు డబుల్ ప్రయోజనం పొందుతారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ప్రధాన పదార్థాలైన సిమెంట్, స్టీల్ జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. గతంలో జీఎస్టీ 28% ఉండగా.. ప్రస్తుతం 18%కు తగ్గించారు. ఈ నిర్ణయం వల్ల నిర్మాణ ఖర్చు బాగా తగ్గి, లబ్ధిదారులపై పడే ఆర్థిక భారం తగ్గనుంది. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడం, సిమెంట్-స్టీల్ పన్ను తగ్గించడం వంటి చర్యలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే కాకుండా లబ్ధిదారులకు ఊరట దక్కనుంది.



# అనగనగా ఒక రాజు.. నవ్వులు తెప్పిస్తోన్న నవీన్, మీనాక్షి!

జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పోలిశెట్టి తాజాగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ చిత్రంలో గుంటూరు కారం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచింది. ఈ మూవీకి మారి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా.. సినీ ప్రియులను తెగ నవ్వించేసింది. ఇంకా ఈ మూవీ రిలీజ్‌కు దాదాపు మూడు నెలలకు పైగానే సమయం ఉంది. అయినప్పటికీ మేకర్స్ ముందుగానే ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో హీరో, హీరోయిన్లు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి చాలా సరదాగా నవ్వులు పండించారు. సినిమా ప్రమోషన్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ అంటూ ఫన్నీగా ప్రోమోలో మెప్పించారు. ఇంకెందుకు ఆలస్యం ఈ ప్రోమోను చూసి ఎంజాయ్ చేయండి. కాగా.. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు.

# అందాలతో కవ్విస్తోన్న కావ్య శ్రీ

బిగ్‌బాస్ సీజన్ 9 ఇప్పుడు మూడో వారం నడుస్తుంది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ హౌస్ లోకి వెళ్లగా.. ఇప్పుడు 13 మంది ఉన్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్ లో కామనర్ దివ్య నికితా హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే మరో సెలబ్రెటీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. బిగ్‌బాస్ సీజన్ 9 మూడో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే మనీష్, శ్రష్టి వర్మ ఎలిమినేట్ కాగా.. ఇప్పుడు మరొకరు హౌస్ నుంచి బయటకు రానున్నారు. మరోవైపు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే కామనర్ దివ్య నికితా హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక త్వరలోనే సీరియల్ బ్యూటీ కావ్య శ్రీ హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆమెతోపాటు మరో నలుగురు సైతం ఎంట్రీ ఇవ్వనున్నట్లు టాక్. అయితే ఇప్పటికే కావ్య శ్రీ పేరు కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తోంది. బుల్లితెర ప్రేక్షకులకు కావ్య గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు జనాలకు ఇష్టమైన హీరోయిన్ ఈ అమ్మడు. గోరింటాకు, చిన్ని సహా పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కావ్య. అలాగే బిగ్ బాస్ సీజన్ 8 సమయంలోనూ ఈ అమ్మడు పేరు మారుమోగింది. సీజన్ 8 విన్నర్ నిఖిల్, కావ్య ఒకప్పుడు ప్రేమలో ఉన్నారు. కానీ కొన్నాళ్లకే వాళ్లిద్దరు విడిపోయారు. దీంతో సీజన్ 8 సమయంలో నిఖిల్ చేసిన కామెంట్స్..కారణంగా కావ్య పేరు తెగ వినిపించింది. ఇక ఇప్పుడు సీజన్ 9లోకి ఈ అమ్మడు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే మొదట్లో బిగ్ బాస్ లోకి రావడానికి ఒప్పుకొని కావ్య.. తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దీంతో ఇప్పుడు ఆమె ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.



# కేఎల్ రాహుల్ భారీ సెంచరీ.. ఆసీస్‌ను చిత్తు చేసిన భారత్

ఆస్ట్రేలియా– 'ఎ' జట్టుతో రెండో అనధికారిక టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. పర్యాటక జట్టును ఐదు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కేఎల్ రాహుల్ భారీ శతకం బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా.. సాయి సుదర్శన్ సెంచరీతో అలరించాడు. ఇక కెప్టెన్ ధ్రువ్ జురెల్ సైతం అద్భుత అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. భారత్– 'ఎ' జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డే సిరీస్‌లు ఆడేందుకు ఆస్ట్రేలియా టీమ్ ఇక్కడకు వచ్చింది. ఇందులో భాగంగా లక్నోలో తొలుత టెస్టులు జరుగగా.. మొదటి టెస్టు డ్రాగా ముగిసింది.

**ఫలితం తేలింది**

ఈ క్రమంలో మంగళవారం మొదలైన రెండో అనధికారిక టెస్టులో మాత్రం.. ఆఖరి రోజైన శుక్రవారం నాటి నాలుగో రోజు ఆటలో ఫలితం తేలింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్‌వర్డ్స్ (88), టాడ్ మర్ఫీ (76) అర్ధ శతకాలతో రాణించగా.. 97.2 ఓవర్లలో 420 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ ఐదు వికెట్లతో చెలరేగగా.. గుర్నూర్ బ్రార్ మూడు, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక తమ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ నిరాశపరిచింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (11)తో పాటు దేవ్‌దత్ పడిక్కల్ (1), కెప్టెన్ ధ్రువ్ జురెల్ (1), నితీశ్ కుమార్ రెడ్డి (1) పూర్తిగా విఫలమయ్యారు.

**ఆసీస్‌కు 226 పరుగుల భారీ ఆధిక్యం**

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్ (38) ఓ మోస్తరుగా రాణించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ 75 పరుగులతో సత్తా చాటాడు. ఆయుశ్ బదోని 21 పరుగులు చేశాడు. ఈ క్రమంలో 194 పరుగులు చేసి భారత్ ఆలౌట్ కాగా.. ఆసీస్‌కు 226 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా ఈసారి 185 పరుగులకే చాపచుట్టేసింది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ (85 నాటౌట్), వికెట్ కీపర్ జోష్ ఫిలిప్ (50) వల్లే ఈ మాత్రం స్కోరు చేయగలిగింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్ మరోసారి ఆకట్టుకున్నారు. వీరిద్దరు చెరో మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆసీస్ భారత్ ముందు 412 పరుగుల (226o185) భారీ లక్ష్యం ఉంచింది. ఈ క్రమంలో గురువారం నాటి మూడో రోజు ఆట ముగిసే సరికి రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది భారత్.

**రాహుల్, సాయి శతకాలు.. టార్గెట్ పూర్తి చేసిన భారత్**

అయితే, 74 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇక 169/2 ఓవర్‌నైట్ స్కోరుతో భారత్ నాలుగో రోజు ఆట మొదలుపెట్టగా.. రాహుల్ తిరిగి బ్యాట్ పట్టి మైదానంలో దిగాడు. మొత్తంగా 210 బంతులు ఎదుర్కొని 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) కూడా శతకం సాధించాడు. అయితే, నైట్ వాచ్‌మన్ మానవ్ సుతార్ (5) వచ్చీ రాగానే వెళ్లిపోగానే.. దేవ్‌దత్ పడిక్కల్ (5) మరోసారి నిరాశపరిచాడు. ఈ క్రమంలో రాహుల్‌కు తోడైన కెప్టెన్ జురెల్ 66 బంతుల్లో 56 పరుగులతో సత్తా చాటాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి 16 పరుగులతో అజేయంగా నిలిచి రాహుల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

**భారత్–'ఎ' వర్సెస్ ఆస్ట్రేలియా– 'ఎ' రెండో అనధికారిక టెస్టు సంక్షిప్త స్కోర్లు**

వేదిక: ఏకనా స్టేడియం, లక్నో
టాస్: భారత్.. తొలుత బౌలింగ్
ఆస్ట్రేలియా–ఎ: 420 %డ 185
భారత్–ఎ: 194 %డ 413/5
ఫలితం: ఐదు వికెట్ల తేడాతో ఆసీస్‌ను ఓడించిన భారత్.

## స్పోర్ట్స్

### ఇండోపాక్ జట్లు ఫైనల్లో ఎన్ని సార్లు తలపడ్డాయి? ఎప్పుడెప్పుడు ఎవరెవరు గెలిచారంటే?



**దుబాయ్:** ఆసియాకప్‌లో ఆదివారం సెప్టెంబర్ 28వ తేదీన ఇండోపాక్ జట్లు ఫైనల్లో పోటీపడనున్నాయి. ఆసియాకప్ టోర్నమెంట్‌కు 41 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అయితే ఇప్పటి వరకు మల్టీనేషనల్ టోర్నీల్లో అయిదుసార్లు ఇండో, పాక్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. అయిదింటిలో పాకిస్థాన్ మూడు సార్లు ఫైనల్స్ గెలిచింది. తొలిసారి ఇండోపాక్ జట్లు వరల్డ్ చాంపియన్‌షిప్ క్రికెట్ ఫైనల్లో తలపడ్డాయి. ఆ టోర్నమెంట్ 1985లో జరిగింది. ఆ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించింది. చివరిసారి రెండు జట్లు 2017లో చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడాయి. ఆ మ్యాచ్‌లో 180 రన్స్ తేడాతో పాకిస్థాన్ గెలుపొందింది.

**వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ క్రికెట్, 1984**

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 9 వికెట్లు కోల్పోయి 176 రన్స్ చేసింది. జావెద్ మియందాద్ 92 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారత బౌలర్ కపిల్ దేవ్ 23 పరుగులిచ్చి మూడు వికెట్లు, శివరామకృష్ణన్ 35 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నారు. ఆ తర్వాత రవిశాస్త్రి 63, శ్రీకాంత్ 67 రన్స్ స్కోరు చేసి 8 వికెట్ల తేడాతో ఇండియాకు విజయాన్ని అందించారు. ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 245 రన్స్ చేసింది. సునీల్ గవాస్కర్ 134 బంతుల్లో 92 రన్స్ చేశాడు. అయితే పాకిస్థాన్ ఆ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. చివరి బంతికి జావెద్ మియందాద్ సిక్సర్ కొట్టి భారత్‌ను నిరాశ పరిచాడు. చేతన్ శర్మ బౌలింగ్‌లో అతను సిక్సర్ బాదాడు. మియందాద్ 114 బంతుల్లో 116 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

**ఆస్ట్రల్–ఆసియా కప్ ఫైనల్ 1994**

పాకిస్థాన్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 6 వికెట్లకు 250 రన్స్ స్కోర్ చేసింది. సయిద్ అన్వర్ 47, ఆమిర్ సోహెల్ 69, బాసిత్ అలీ 57 రన్స్ స్కోర్ చేశారు. చేజింగ్ ఇండియా తడబడింది. 211 పరుగులకే ఆలౌటైంది. వినోద్ కాంబ్లీ ఒంటిరి పోరాటం చేశాడు. అతను 56 రన్స్ స్కోర్ చేశాడు.

**ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఫైనల్**

ఫైనల్లో గౌతం గంభీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 54 బంతుల్లో 75 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ కూడా 16 బంతుల్లో 30 రన్స్ చేశాడు. దీంతో ఇండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 157 రన్స్ చేసింది. దీనికి బదులుగా పాకిస్థాన్ ధీటుగా ఆడినా 152 రన్స్‌కే ఆలౌటైంది. మిస్బా ఉల్ హక్ ఒంటరి పోరాటం చేసినా ఓటమి తప్పలేదు.

**చాంపియన్స్ ట్రోఫీ 2017 ఫైనల్**

టోర్నీలో ఫేవరేట్‌గా పోటీలో దిగిన భారత్ అనూహ్యతి రీతిలో ఫైనల్లో ఓడింది. పాక్ బ్యాటర్ ఫకర్ జమాన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 114 రన్స్ స్కోర్ చేశాడు పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 338 రన్స్ చేసింది. ఇక చేజింగ్ ఇండియా బ్యాటింగ్ లైనప్ తడబడింది. రోహిత్, విరాట్, ధావన్ వికెట్లను ఆమిర్ తీశాడు.



PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.